

## ఏసిబి వలలో చిక్కిన అవినీతి విద్యుత్ చేప

ఓ రైతు నుండి రూ.50వేలు లంచం డిమాండ్ చేసిన ఆర్టిజన్ గ్రేడ్ -2 అధికారి

ముందు రూ. 20వేలు, తరువాత రూ.30 వేలు ఇచ్చేవిధంగా ఖరారు

ఏసిబిని ఆశ్రయించిన బాధిత రైతు


రూ20వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసిబి అధికారులు


8లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17, మే 2024 8 పేజీలు





# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై ఫోకస్

- బరిలో 52 మంది అభ్యర్థులు
- 11 జిల్లాల్లో 4,61,806 మంది ఓటర్లు
- వరుస ఎన్నికలతో రాజకీయ పక్షాలు బిజీ
- కొనసాగుతున్న సమీక్ష సమావేశాలు
- ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ

ప్రభాతవార్త, సూర్యపేట: వరుస ఎన్నికలతో వివిధ రాజకీయ పక్షాలు బిజీ అయ్యాయి. గత ఏడాది నవంబర్‌లో శాసన సభ ఎన్నికలు జరిగాయి. మే 13న లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. ఇంకా ఫలితాలు వెలువడలేదు. ఈ క్రమంలో ఈ నెల 27న నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో వరుస ఎన్నికలతో వివిధ రాజకీయ పక్షాల నేతలు బిజీ షెడ్యూల్లో ఉండిపోయారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు 10రోజుల వ్యవది ఉండటంతో వివిధ పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అయా నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థులు ఓటర్లను కోరుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యపేట, నల్లగొండలో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు సమాయత్తమయ్యారు. పట్టభద్రులంతా తనకు ఓట్లు వేసి పట్టం కట్టాలని కోరుతున్నారు.

2వ పేజీలో...




# రాష్ట్రంలో బీజేపీకి 12 సీట్లు వస్తాయి

కాంగ్రెస్‌ను ప్రజలు ఛీకొడుతున్నారు

మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల


నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: రాష్ట్రంలో బీజేపీకి 12 ఎంపీ సీట్లు వస్తాయని నల్గొండ లోక్‌సభ స్థానంలో బీజేపి భారీ మెజార్టీతో గెలవబోతున్నామని మాజీ మంత్రి మల్కాజిగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా గురువారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఛీకోడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల పరిస్థితి పెనం నుంచి పోయ్యిలో పడ్డట్టుందన్నారు.

8వ పేజీలో...

# లే అవుట్‌లనే మార్చేసిన రియలేస్టేట్ వ్యాపారులు

- సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్
- రియలేస్టేట్ గుప్పిట్లోకి వెళ్తున్న మాటిగేజీ భూములు
- చిన్న నీటి వనరులను ధ్వంసం చేస్తున్న వెంచర్‌ల నిర్వహకులు
- అటువైపు దృష్టి సారించని అధికార యంత్రాంగం
- ఎట్టకేలకు ఏర్పడ్డ నిషేధ ఆజ్ఞల బోర్డులు

గుండాల, ప్రభాతవార్త : ఇప్పటి వరకు బోర్డులను తిప్పేస్తూ వస్తున్న రియలేస్టేట్ వ్యాపారులు ఏకంగా రాత్రికి రాత్రే లే అవుట్‌లను మార్చేస్తున్న సంఘటన ఆలస్యంగా మండలంలోని మరిపెడగ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తున్న రియలేస్టేట్ వ్యాపారులు రోజుకో బోర్డులను ఏర్పాటు చేస్తూ అమాయక ప్రజలకు ఫ్లాట్‌లను అంటగడుతూ నిలువునా దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిస్తున్న తరుణంలోనే రియల్టర్‌లు కొత్త అవతారానికి తెర దించినట్లు కనిపిస్తుంది. మరిపెడగ గ్రామంలో సర్వే నెంబర్ 121,122,123, 124, 125, 126, 127, 144,145, 146,147,148,149లో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఫాం ల్యాండ్ నిర్వహణ పేరుతో గత కొంతకాలంలో అనధికారిక వెంచర్లును నిర్వహిస్తున్నారు.



2లో...

# నియోజకవర్గంలో మట్టి దందా..

- జోరుగా చెరువు మట్టిని అమ్ముకుంటున్న వైనం
- పట్టించుకోని ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ అధికారులు
- మట్టి దందా వె నుక రాజకీయ పైరవీకారులు

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఉన్న చెరువుల నుంచి అక్రమంగా గత నెల రోజులుగా యదేచ్ఛగా మట్టి తరలిస్తూ కొంత మంది లక్షల రూపా యలు సంపాదిస్తున్నారు. వేసవి కాలం కావడంతో నియోజకవర్గంలోని చెరువులలో పూడికతీతలో భాగంగా వ్యవసాయ భూములకు మట్టి తరలించేందుకు రైతు_లుగా అనుమతి పొందిన కొందరు మట్టిని గ్రామాలలో, పట్టణాలలో నిర్మిస్తున్న నూతన గృహ నిర్మాణాలకు, ఇటుక బట్టీలకు, రోడ్ల నిర్మాణానికి, ఇతర అవసరా లకు తరలిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజు అన్ని చెరువుల నుంచి ప్రొక్లయిన్ల ద్వారా వందలాది ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకొని మట్టిని అమ్ముకుంటూ మట్టి దందా వ్యాపారం యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

2వ పేజీలో...




# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

తనని గెలిపిస్తే చట్టసభల్లో వాయస్ వినిపించి వేసిన ఓటును వృదా చేయకుండా ప్రజల పక్షాన నిలబడి సమస్యల సాధనకు కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న హామీ ఇస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న ప్రచారంలో ముందున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు ఆయా నియోజకవర్గాల పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు బాధ్యతలను అప్పగించారు. పట్టభద్రులకు ఫోన్లు చేసి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ మాత్రం గెలుపుపై పూర్తిస్థాయి దృష్టి సారించింది. గతంలో జరిగిన రెండు సార్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందగా ఈసారి తమ ఖాతాలో గెలుపును వేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఈక్రమంలో పలు పార్టీల మద్దతను కూడగట్టుకొని పట్టభద్రులు వద్దకు వెళ్లి ఓట్లు వేసి గెలపించాలని కోరుతున్నారు. టిఆర్ఎస్ నుండి రాకేష్‌రెడ్డి పోటీ చేసున్న సంగతి తెలిసిందే. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిలు రాకేష్‌రెడ్డి గెలుపుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించి ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పట్టభద్రులను కలిసేలా చర్యలు తీసుకుంటున్నారు. మూడవ సారి కూడా టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందేలా ఆ పార్టీ నేతలు కృషి చేస్తున్నారు. బీజేపి నుండి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బీజేపి కూడా గెలుపొందేందుకు సర్వశక్తులు వడ్డుతుంది. ఈ మేరకు ఇంచార్జీలను నియమించి ప్రచార పర్వాన్ని ప్రారంభించింది. తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని పట్టభద్రులను కోరుతున్నారు. ప్రచార గడువు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ప్రధానంగా కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజేపి అభ్యర్థుల మద్య పోటీ నెలకొంది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. సూర్యపేట,భువనగిరి, నల్గొండ, జనగామ, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, సిద్దిపేట జిల్లాలో ఉన్నాయి.మొత్తం 4,61,806 మంది ఓటర్లు ఉన్నారు.12 జిల్లాలోని ఓటర్లను కలిసేందుకు క్షేత్ర స్థాయిలో బాధ్యతలు తీసుకున్న ఆయా పార్టీల నాయకులు ప్రచార పర్వంలో మునిగిపోయారు. పలు చోట్ల అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల్లో గెలిపిస్తే అమలు చేసే హామీలను తెలియజేస్తున్నారు. ఈ నెల 9న నామినేషన్ల దాఖలు పర్వం ముగిసింది. 69 మంది నామినేషన్ వేయగా ఈనెల 10న నిర్వహించిన పరిశీలనలో ఆరు నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.63 మంది నామినేషన్లను సక్రమంగా ఉండగా ఈనెల 13న జరిగిన ఉపసంహరణలో 11 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా నియోజకవర్గాల స్థాయిలో అభ్యర్థులు నిరుద్యోగ యువకులతో సమావేశాలు నిర్వహిస్తూ హామీల వర్షం కురిపిస్తున్నారు. అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యారు. సూర్యపేట జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సౌకర్యాల కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎఫ్ఎస్‌టి బృందాల నిఘాలు పెంచారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సిద్దం చేశారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని అధికారులు ఆదేశించారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జిల్లా సాధారణ పరిశీలకుడుగా రాహుల్ బొజ్జాను నియమించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. దీంతో ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తమయ్యారు.ఎన్నికలకు సంబంధించి సమస్యలు,ఫిర్యాదులు ఉంటే 9866377107 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రచారాలు సభలు సమావేశాల నిర్వహణకు అభ్యర్థులు ఏఆర్ఓల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారానికి అనుమతులు నల్గొండ కలెక్టర్ నుంచి తీసుకోవాల్సి ఉంటుందని రాహుల్ బొజ్జ సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించారు. బ్యాలెట్ బాక్స్‌లను కూడా సిద్దం చేశారు. పోలింగ్ కేంద్రాలను కూడా సిద్దం చేస్తున్నారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఆయా పార్టీల అభ్యర్థులు ముమ్మరం చేయనున్నారు.

# లే అవుట్‌లనే మార్చేసిన రియలేస్టేట్ వ్యాపారులు
















మొదటి పేజీ తరువాయి

ఈ వెంచర్లలలో వ్యాపారాలు నిర్వహించే రియలేస్టేటర్స్‌లు చిన్న నీటి వనరులను ధ్వంసం చేయడమే కాకుండా ఆనవాళ్ళు లేకుండా సదరు భూములను మార్చేశారు. ఏకంగా ప్రభుత్వ నిబంధనలను ధుంగలో తొక్కడమే కాకుండా ఆర్‌వోఆర్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ సాదాబైనామాలో వందల ఎకరాలను రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకున్న భూములు మార్చేస్తున్నారు. ఇటీవల అనధికారిక వెంచర్లతో రియలేస్టేట్ వ్యాపారాన్ని నిర్వహించే వ్యక్తులు కొనుగోలు చేసిన భూములు ఇప్పటికే మండల కేంద్రంలోని వివిధ బ్యాంకుల్లో మాటిగేజి చేసి అటు దీర్ఘకాలిక రుణాలు, ఇటు స్వల్పకాలిక రుణాలు పొందినట్లు సమాచారం. సదరు రుణాలను బ్యాంకులకు చెల్లించకుండానే సదరు వ్యక్తులు రియలేస్టేట్ వ్యాపారులకు అట్టి భూములను అమ్మేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలాం ఉండగా గతంలో వెంచర్లు నిర్వహించిన రియలేస్టేట్ వ్యాపారి లేఅవుట్‌తో ఇటీవల ఏకంగా మార్చేసి నయా బోర్డులను ఏర్పాటు చేయడమే కాకుండా లే అవుట్‌లనే మార్చేశారు. గతంలో ఏర్పాటు చేసిన లే అవుట్‌లలో వందలాది మంది ఫ్లాట్‌లను ఖరీదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇటీవల ఫ్లాట్‌లను ఖరీదు చేసుకున్నలబ్ధిదారులు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి సదరు ఫ్లాట్‌లను పరిశీలించుకోగా .. ఎటువంటి ఆనవాళ్ళు లేకుండా ధ్వంసం చేశారు. ఇటీవల సదరు బాధితులు ఏకంగా జిల్లా ఉన్నతాధికారులకు తమ ఓటు విన్నవించుకున్నట్లు సమాచారం. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్రమైన విచారణ జరపాలని జిల్లా పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఒక వైపు బోర్డులను మార్చేయడమే కాకుండా రాత్రికి రాత్రే లే అవుట్‌లను మార్చి వేస్తూ గతంలో ఉన్న రోడ్లను, హద్దులను ధ్వంసం చేస్తున్న వ్యవహారాలపై ప్లాట్‌లను కొనుగోలు చేసిన లబ్ధిదారులు రియలేస్టేట్ వ్యాపారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారు. మరిపెడగ గ్రామంలో ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న రియలేస్టేట్ వ్యవహారంలో ప్లాట్‌లను ఖరీదు చేసుకోవద్దంటూ ఏకంగా మరిపెడగ గ్రామపంచాయతీ అధికారులు వెంచర్‌ల నిర్వహణ ప్రదేశంలో నిషేధ ఆజ్ఞలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేశారు. అయినా రియలేస్టేట్ వ్యాపారులు అవేమి తప్పుకు పట్టవన్న చందంగా వ్యవహరిస్తూ యధావిధంగా సదరు భూముల్లో అభివృద్ధి పనులు చేపడుతూనే అమాయక ప్రజలకు ఫ్లాట్‌లను అంటగట్టే ప్రయత్నానికి ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ గ్రామంలో ఈ అనధికారిక వెంచర్ల వ్యవహారం రోజుకో సంఘటన వెలుగులోకి రావడమే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం తలెత్తే సంఘటనలు చోటుచేసుకుంటున్న సంబంధిత అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ నివేదికలను పంపించకుండా దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వైపు ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొట్టడమే కాకుండా మరిపెడగ గ్రామపంచాయతీకి చెందాల్సిన 1/10వ వంతు భూములను సైతం ఫ్లాట్‌ల విక్రయేతలకు అమ్ముతూ రెండు చేతిలా లక్షలు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇటీవల వెంచర్లలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టవద్దంటూ ఏకంగా నోటీసులు జారీ చేసినా వెంచర్ల నిర్వహకులు మాత్రం తమ వ్యాపారాలను యధావిధంగా కొనసాగించడమే కాకుండా స్థానిక రాజకీయ నేతలను మచ్చిక చేసుకుంటే పాచికలను ఏరవేసే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఈ అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న సర్వే నెంబర్‌లలో సమగ్ర విచారణ జరిపిస్తే అనేక అవకతవకలు అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

# నియోజకవర్గంలో మట్టి దందా ..

మొదటి పేజీ తరువాయి

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహారించడం వల్ల ఈ అక్ర మార్కుల మట్టి దందాకు అడ్డే లేకుండా పోయింది. ఈ మట్టిని తరలిస్తున న్న ట్రాక్టర్లు గ్రామాలలో, పట్టణాలలో వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమైన సంఘటనలు ఎన్నో జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వేసవిలో వాస్తవంగా చెరువు మట్టి తరలించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రభుత్వ నిబంధన లకు లోబడి రైతు అవసరాల కోసం మట్టిని తరలించడానికి అనుమతిస్తారు. అయితే చెరువు సమీపంలో ఉన్న రైతులకు ఈ రకంగా మట్టిని తమ పొలాలకు తరలించుకునేందుకు మాత్రమే అనుమతి ఉన్నా అందుకు విరుద్దంగా కొంతమ ంది దళారులు అధికారులను మచ్చిక చేసుకొని రాజకీయ పైరవీలతో రైతుల పేరుతో ఈ మట్టి దందా వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. రైతులు మట్టిని తరలించుకునేందుకు రెండు లేదా నాలుగు ట్రాక్టర్లు మాత్రమే గ్రామాలలో వారికి ఉపయోగం ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా మట్టి తరలించేందుకు చెరువుల వద్ద 40, 50 ట్రాక్టర్లతో పగలు, రేయి తేడా లేకుండా మట్టి ని ఇష్టం వచ్ చ్చినట్లు్లగా తరలించుకుని పోయి ఒక్కొక్క ట్రాక్టర్ మట్టికి రూ.500ల నుంచి రూ.1000 వరకు వసూలు చేసుకుంటూ ప్రతిరోజు లక్షలలో ఈ





దళారులు డబ్బులు దండుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ దందా నియోజకవర్గంలో రెండు రోజుల నుంచి జోరందుకుంది. ముఖ్యంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ముత్తివానికుంట, పోతిరేనికుంటలతోపాటు మండలంలోని లక్కారం, సీతారాంపురం, బూరుగడ్డ, వేపలసింగారం, శ్రీనివాసపురం, అంజ లీపురం గ్రామాలలో ఈ మట్టి దందా గత కొన్ని రోజులుగా ఇష్టం వచ్చిన విధంగా నడుస్తుంది. అంతేగాకుండా హుజూర్‌నగర్, గరిడేపలి ్ల, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు, చింతలపాలెం మండలాల్లో కొంత మంది దళారులు సిండికేట్‌లుగా మారి రైతుల పేరుతో మట్టి తోలుకుంటున్నట్లుగా నటిస్తూ అనుమతులు పొంది అందుకు విరుద్ధంగా ఈ మట్టిని గృహాల నిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి, నియోజకవర్గంలో జరుగుతున్న కాల్వల ఆధునీకీకరణ పనులకు, ఇటుకల నిర్మా ణానికి బట్టీ యజమానులకు మట్టిని తరలిస్తూ అక్రమ సొమ్మును సంపాదిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తూ.తు. మంత్రంగా మట్టి తవ్వ కాల వద్దకు వెళ్లి వెనుదిరిగి వస్తున్న సంఘటనలు చాలా జరిగాయి. రాజకీయ పరమైన ఒత్తిళ్లతో అధికారులు ఈ మట్టి దందాను నిలువరించలేకపోతున్నట్లు తెలు సో్తంది. ఇప్పటికైనా ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మట్టిని కేవలం సమీప రైతులే తీసుకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని, అక్రమార్కుల పని పట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి





ః మాజీ సీఎల్పీ నేత జానా, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, మే 16:*

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ, ఖమ్మం, వరంల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికు సంబంధించి నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని లక్ష్మీనర్సింహాగార్డెన్స్‌లో పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని తీన్మార్ మల్లన్నతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్‌మల్లన్నకు పట్టభద్రులందరూ అండగా ఉండాలని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు ఎలాగైతే పనిచేశారో తీన్మార్ మల్లన్న విజయం కోసం అదే విధంగా కృషి చేయాలన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై అక్రమకేసులు పెట్టిందని అయినా తలవంచలేదన్నారు. జైలుకు పంపితే కుటుంబానికి, సమాజానికి దూరంగా ఉన్నా బెదరలేదన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కబ్జాలు, అక్రమ సంపాదన తప్ప నిరుద్యోగులు, ఉద్యోగుల బాధలు తెలియవన్నారు. 317 జీవో ద్వారా ఉద్యోగులకు ఇబ్బందులు కలిగాయని వాటిని సరిచేస్తామన్నారు. తన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్,యడవల్లి రంగసాయిరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, మేరెడ్డి వెంకట రాహుల్‌రెడ్డి, రావుల చినబిక్షం, శంకర్‌నాయక్, యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, అన్నపూర్ణ, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, అబ్బిడి కృష్ణారెడ్డి, రామేశ్వరీ, భారతిభాస్కర్‌నాయక్, అంగోతు భాస్కర్ నాయక్, అంగోతు భగవాన్‌నాయక్, అనుముల పాండమ్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆద్వర్యంలో రైతు బోనస్ కోసం ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త*



వరి ధాన్యానికి క్వీంటాకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సిఎం కేసిఆర్ పిలుపు మేరకు గురువారం నారాయణపురంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహా, సిద్దగోని శ్రీను, బోడ రాజు, తెలంగాణ భిక్షం, వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నర్సింహా, జక్కిడి యాదిరెడ్డి, నలపరాజు స్వామి, రమేష్, శ్రీను, రాములు, వెంకటేశం, రమేష్, చంద్రశేఖర్, శ్రీను తదితరులున్నారు.

## భారత ఆహార సంస్థ నూతన ఉద్యోగులకు క్షేత్రస్థాయి శిక్షణ

*నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి, మే 16:*



భారత ఆహార సంస్థ నల్గొండ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగంలో చేరిన వారికి మొదట విడతగా ఏడుగురిని సంస్థ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి శిక్షణకు గురవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ నూతన బ్యాచ్ వారికి రెండు వారాల పాటు సంస్థ యొక్క ప్రధాన విభాగాలైన ప్రోక్యూర్మెంట్, స్టోరేజ్, కాంటాక్ట్స్ వంటి వాటితో పాటు ఇతర విభాగాల గురించి సమగ్ర అవగాహన పొందే విధంగా శిక్షణ ఇస్తారని, అదే విధంగా సంస్థ గోదాముల్లో నాణ్యత నియంత్రణ, డిపో కార్యక్రమాల గురించి కూడా అవగాహన కల్పిస్తారని అన్నారు.శిక్షణార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పెరుగుతున్న సాంకేతికత వాడకాన్ని మరింత ఆకలింపు చేసుకుని తద్వారా సంస్థ పురోగతికి తోడ్పడాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఉద్యోగులు అజయ్, ముకేష్, లచిరాం, గిరిష్మ, పాల్, లక్ష్మిపార్వతి, లలిత, యూనియన్ ప్రతినిధి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఫోటో గ్రాఫర్‌కు ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, మే 16, ప్రభాతవార్త:*

చిట్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు మునగాల శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు తన ఎడమ కంటికి గాయం అయ్యి ఆపరేషన్ జరిగి గత కొన్ని నెలలుగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. వైద్య ఖర్చులకు గాను మండల అసోసియేషన్ సభ్యులు రూ. 25,500 శ్రీకాంత్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న, జిల్లా సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్, మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కుటుంబ భరోసా ఇంచార్జి దేశబోయిన సైదులు, దుడ్డు చంద్రం, గాలి యాదగిరి, భయ్యా రవి, జటంగి శేఖర్, అవిశెట్టి మల్లేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ఈటెల

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*



ఈ నెల 27న జరగబోవు వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజి మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక స మావేశానికి ఆయన ప్రేమేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.ఈ సందర్భంగా మండల నాయకులు బెక్కంటి గణేష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి యువతకు పూర్తి అవగాహన కల్పించి ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.అనంతరం ఈటెల ఎన్నికల సందర్భంగా కీలకమైన విషయాలపై నాయకులకు తగు సూచనలు అందజేశారు.కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తప్పిన పెను ప్రమాదం..

### లారీ-మోటార్ సైకిల్ ఢీ దగ్ధమైన మోటార్ సైకిల్

### భర్తకు తీవ్ర గాయాలు, భార్యకు స్వల్ప గాయాలు

**చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామ శివారులో గురువారం పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రాకు కలిక శ్రీనివాస్(59), అతడి భార్య విజయలక్ష్మీ(48)లు హైద్రాబాద్ ఓల్డ్ సిటీలోని రక్షాపురం కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆంధ్రాలో జరిగిన సార్వరతిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం తూఫ్రాన్‌పేట సమీపంలోకి రాగానే లారీని ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో మోటార్ సైకిల్ రోడ్డుపై పడిపోయింది. మోటార్ సైకిల్‌పై ఉన్న భార్య, భర్తలు ఇరువురు పక్కకు పడటంతో పెను ప్రమాదం తప్పింది. లారీ కింద పడిన మోటార్ సైకిల్‌ను లారీ కొద్ది దూరం ఈడ్డుకుంటూ వెళ్లడంతో మోటార్ సైకిల్ పెట్రోల్ ట్యాంకు నుంచి లీకైన పెట్రోల్‌తో ఒక్క సారిగా మంటలు చెలరేగి మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధమైంది. రోడ్డు పక్కన పడిపోయిన శ్రీనివాస్ రెండు కాళ్లు ఇరిగిపోగా, విజయలక్ష్మీకి స్వప్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో హైద్రాబాద్‌కు తరలించారు. ఈ మేరకు గాయపడిన శ్రీనివాస్ కుమారుడు అవినాష్ ఫిర్యాదు మేరకు సిఐ అశోక్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## విద్యుదాఘాతానికి గుర్రై ఇల్లు దగ్ధం

*బీబీనగర్, మే 16 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో దంతూరి ఆంజనేయులు -బాలమణి ఇంట్లో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న ఫ్రిజ్ పేలి ఇంట్లో ఉన్న సామాగ్రి, పర్పులు, బియ్యం, బీరువా కాలిపోయాయి. దీంతో నిత్యావసర సరుకులు, బట్టలు మహిళా సంఘంకు సంబంధించిన దబ్బులు రూ.25 వేలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి మనోధైర్యం ఇచ్చి తనవంతు సహాయంగా సమకూర్చిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షులు పాలకూరి శ్రీనివాస్‌గౌడ్, గీత పారిశ్రామిక అధ్యక్షులు వనం శ్రీశైలం, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, ముష్కే జైపాల్, జాన సత్యనారాయణ, మాధవచారి, ఈసారపు రవి, రాగుల నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

## గూడూరు నిఖిల్‌రెడ్డిని ప్రశంసించిన సిఎం రేవంత్‌రెడ్డి

*బీబీనగర్, మే 16 ప్రభాతవార్త*



శాసన సభ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాల్లో చేస్తున్న కార్యక్రమాలు, అమలు పర్చుతున్న సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటూ, అటు కేంద్రంలో బిజెపి పార్టీ, ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనైతిక పాలనను ఎండగడుతూ పార్టీ గెలుపు కోసం నిరంతరం కష్టపడుతున్న రాష్ట్ర యువజన నాయకులు గూడూరు నిఖిల్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. గురువారం హోటల్ దాస్పల్లాలో జరిగిన సోషల్ మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మురుగు కాలువ మరమ్మత్తులు చేపట్టాలి

*నడిగూడెం,మే16, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం రామాలయం వీధిలో మురుగు కాలువ అధ్వానంగా తయారైంది. మురుగునీటి సరఫరా నిలిచిపోవడంతో కాలువను తవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. భారీ వర్షం కురిసినప్పుడెల్లా నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఇండ్లల్లోకి మురుగునీరు ప్రవేశిస్తుంది. కాలువ మరమ్మత్తులు జరిపించాలని అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో కాలువను తవ్వక తప్పలేదు. అధికారులు స్పందించి వెంటనే మురుగుకాలువ మరమ్మత్తులు చేపట్టి సక్రమంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా యాదవ బజారులో మురుగుకాలువపై ఏర్పాటు చేసిన గూనలు దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. తెలియని వారు గుంతలో పడిపోతున్నారు. గతంలో అధికారులకు కొత్త గూనలు ఏర్పాటు చేయాలని విన్నవించినప్పటికి స్పందించలేదు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువల మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఈనెల 8న జరిగే మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జూన్ 8న జరగబోయే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కక్షి దారులకు లోక్ అదాలత్ గురించి చైతన్య పరచాలని న్యాయవాదులను కోరారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సిహెచ్.సత్యనారాయణ, పిపి బొబ్బ కోటిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, బార్ అసోసియేషన్ సభ్యులు మంద వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, ఎస్‌కే నాగుల్ పాషా, సీనియర్ న్యాయవాదులు వి.రంగారావు, సిలివేరు వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, రంజాన్ బాష, రియాజ్, బాలయ్య, శరత్ కుమార్, మండల లీగల్ సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వనాల్లో ఎండుతున్న చెట్లు

*నడిగూడెం,మే16, ప్రభాతవార్త :*

మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోతున్నాయి. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులకు పరిపాలన బాధ్యతలను అప్పగించారు. తీవ్ర ఎండల కారణంగా చెట్ల సంరక్షణకు సరిపడా నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయి. అధికారులు కూడా ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని చెట్లకు పోస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల సంరక్షణ అధికారులకు భారంగా పరిణమించింది. ఇప్పటికి గ్రామాల్లో త్రాగునీటి సమస్య కారణంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పల్లె ప్రకృతి వనాల సంరక్షణ ఇబ్బందిగా మారింది. తిరిగి వర్షాలు కురిస్తే తప్ప పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల సంరక్షణ సాధ్యపడదు. మండలంలోని 15 గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రత్యేక శ్రద్ధ చూపి చెట్లు ఎండిపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

*నడిగూడెం,మే16, ప్రభాతవార్త :*

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. రిజర్వేషన్‌లు పెంచిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని అన్నారు. బీసీ ఓట్లు తోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఎక్కువ శాతం అవకాశం కల్పించాలని మురళీకృష్ణ కోరారు.

## ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొరివి శివరాం గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రశ్రేణిలో ఉందని ఎంతో మంది యువ నాయకులకు ఆయన ప్రేరణ అని అన్నారు.

## మండలంలో ఎమ్మెల్సీ ఓటర్లు 2028

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండలంలో ఎమ్మెల్సీ ఓటర్లు 2028 ఉన్నట్లు అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 2028లలో పురుషులు 1402, మహిళలు 626 ఉన్నట్లు తెలిపారు. ఎన్నిక ప్రక్రియ రెండు పోలింగ్ బూత్‌ల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మర్రిగూడలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**...అతలాకుతలమైన పరిసర ప్రాంతాలు**

*మర్రిగూడ,16మే.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలో గురువారం రాత్రి 7నుండి 8 గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో పరిసర ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. మూగజీవాలు,రైతన్నలు గ్రామాలకు చేరకముందే ఊహించని రీతిలో మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షం కురవడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.దీనికి తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో ఎటూ తోచని స్థితిలో గ్రామాలకు చేరుతున్న రైతులు పిడుగులు పడుతాయేమోనని,చెట్లు కూలి మీద పడతాయేమోనని బిక్కుబిక్కుమంటూ తడుస్తూ ఇండ్లకు చేరారు. కృతిక కార్తెవలన ఒకవైపు మండుటెండలు, మరోవైపు ఊహించని రీతిలో భయానకంగా భారీ వర్షం కురుస్తుండటంతో పరిస్థితి అతలాకుతలంగా కనిపించింది. ఏది ఏమైనా వర్షాకాలం మున్ముందు వస్తుందా అన్న ఆశలతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## డిండి డ్యాంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

*డిండి, మే 16,ప్రభాతవార్త*

డిండి డ్యాంలో గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైనట్లు డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు. ఈమేరకు గురువారం డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి డ్యాంలో మహిళ శవం కన్పించడంతో వారు డిండి పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్యకు సమాచారం అందించగా ఆయన డిండి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి డ్యాంలోవున్న మహిళ శవాన్ని బయటకు తీశారు. కాగా అట్టి మహిళ శవం కుళ్ళిన స్థితిలో ఉంది. మహిళ వయస్సు దాదాపు 50 సంవత్సరాలు ఉంటుందని, 5.4 అడుగుల ఎత్తు ఉందని, ఎరుపురంగు చీరలో,ఆకుపచ్చ రంగు జాకెట్ ధరించి ఉందని, ఒంటిపై ఎలాంటి ఆభరణాలు లేవని,రెండు చేతులకు రెండు బంగారు రంగు గాజులు ఉన్నాయన్నారు. అట్టి మహిళకు సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే డిండి సిఐ 8712670155 నెంబర్‌కు గానీ, డిండి ఎస్ఐ 8712670223 నెంబర్‌కు గానీ సమాచారం అందించాలని ఎస్ఐ రాజు విజ్ఞప్తి చేశారు.

కోదాడ వార్త



## విత్తనాలను అందుబాటులో ఉంచాలి

*నడిగూడెం,మే16, ప్రభాతవార్త :*

వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు వరి విత్తనాలను ఇతర పంటల సాగుకు విత్తనాలను అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. గత ప్రభుత్వం సబ్సీడీలను ఎత్తి వేయడంతో రైతులు మార్కెట్‌లో అధిక ధరలు చెల్లించి వరి విత్తనాలను కొనుగోలు చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సీడీపై విత్తనాలను రైతులకు సకాలంలో అందజేయాలన్నారు. వరితో పాటు పత్తి, పెసర, కంది, వేరుశనగ, మొక్కజొన్న, తదితర పంటలను రైతులు సాగు చేస్తారని అన్నారు. యాసంగిలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి పంట దెబ్బ తిని రైతులు నష్టపోయినందున ఈ వానాకాలంలో అయినా అదునులో వరి సాగు చేసేందుకు విత్తనాలను సకాలంలో అందజేయాలని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

*నడిగూడెం,మే16, ప్రభాతవార్త :*

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను ఎండగట్టి ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన తీన్మార్ మల్లన్న గెలుపుకు పట్టభద్రులంతా సహకరించాలని కోరారు.

## బారకత్ గూడెంలో డ్రైనేజీ అస్తవ్యస్తం

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బారకత్ గూడెంలో డ్రైనేజీ అస్తవ్యస్తమైంది. వివరాల్లోకెళ్తే గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్నటువంటి డ్రైనేజీ అస్తవ్యస్తమై దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు బురదమయంగా పూడిక తీసిన రోడ్డుపైన వేయడంతో బాటసారులకు ఇబ్బందిగా తయారైంది. దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించే విధంగా చూడాలన్నారు.

## ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

*డిండి, మే 16,ప్రభాతవార్త*

డిండి ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.పి.లక్ష్మణ్‌స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం డిండిలోని ఐటిఐలో కోపా, డ్రాఫ్ట్స్ మెన్, సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ(ఇంగ్లీష్) మరియు వెల్డర్ ట్రేడ్లయందు మొదటి విడత సీట్ల భర్తీకొరకు పదవ తరగతి, మరియు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, 14సంవత్సరాల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ కొరకు జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమదరఖాస్తులను హెచ్‌టిటిపి: //ఐటిఐ.తెలంగాణ. జిఓవి.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నెంబర్, ఎస్ఎస్‌సి మెమో, 4-10వ తరగతి వరకు బోనోఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈమెయిల్ ఐడి మరియు ఫోటోతో ఇంటర్నెట్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు.

# పేద బడుగు వర్గాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం చేసింది శూన్యం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్‌టౌన్ మే 16 ప్రభాతవార్త

దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసింది శూన్యమని, బడా కార్పోరేట్ శక్తులనే బిజెపి అభివృద్ధి చేసిందని రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు ఎవరి పైసలతో వారే బ్యాంక్ అకౌంట్ తెరిస్తే దాని పేరు జన్ ధన్ ఖాతా అని, ఎవరి ఇల్లు వాళ్లే ఊడ్చుకుంటే స్వచ్ఛ భారత్ అని , ఎవరి పిల్లల్ని వారే పెంచుకొని చదివించుకుంటే అది భేటీ బచావో, భేటీ పడావోగా, అలాగే పిల్లలకోసం అకౌంట్‌లో పైసలు దాస్తే సుకన్య సమృద్ధి యోజనగా పేరు పెట్టారే తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. ఈ పథకాలలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో బిజెపి అన్ని ప్రభుత్వ రంగాలన్నీ సంక్షోభంలో కూరుకుపోయేటట్లు విధానాలు అమలు చేశారన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి దేశంలో 5 కోట్ల ఉద్యోగాలు మాయం చేసి నిరుద్యోగ యువతకుమొండి చేయి చూపించారన్నారు. బిజెపి ప్రభుత్వం న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం, కాగ్, లోక్‌పాల్, సిబిఐ, ఎన్ఐఏ, ఈడి, మీడియాలాంటి సంస్థలను అనుకూలంగా మార్చుకొని ప్రతిపక్ష నాయకులు



లక్ష్యంగా దాడులు చేయడం చేసిందన్నారు. బిజెపి పాలకులు భారతదేశం సెక్యులర్ దేశం అన్న విషయం మర్చిపోయి కాషాయికరణ కోసం ప్రయత్నించారన్నారు. రాబోవు కాలంలో దేశంలోని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల ద్వారా మతాన్ని పక్కకు పెట్టి అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టే నాయకులను ఎన్నుకోబోతున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రాంరెడ్డి, కొట్టు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త

నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో 16వ రోజు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. కీ.శే. రేపాల సుదర్శన్ ధర్మపతి న్ రాజేశ్వరిల జ్ఞాపకార్థం రేపాల విజయ్‌కుమార్ అనితల కుమారులు మహంతసాయి,సుప్రతిలు విరాళంగా ఇవ్వగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీప్రసన్న, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పాల్వాయి రమేష్, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీవాసరావు, ఊటుకూరు నటరాజ్, కట్టమూరి మధు,



పాల్వాయి గోపాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ, ఉప్పల పుల్లయ్య, తడకమల్ల పరమేశం, ఒరుగంటి శ్రీనివాస్, చందా కిషన్, గెల్లి రాంప్రసాద్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ఆపరేటర్లు, కోఆర్డినేటర్ల వేతనాల మంజూరు పట్ల హర్షం

నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త



ధరణి ఆపరేటర్లకు, జిల్లా కోఆర్డినేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల వేతనం మంజూరు చేయడం పట్ల ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నగాని పురుషోత్తం గురువారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, తదితరభూ సంబంధిత సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 600 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు, జిల్లా కో ఆర్డినేటర్లకు పెండింగ్‌లో ఉన్న 10 నెలల జీతం మంజూరు చేయడంతో కుటుంబాలలో ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. 2018 నుండి ఒక్క నెలలో కూడా స క్రమంగా జీతాలు చెల్లించలేద ని, వేతనాల విషయంపై పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ధరణి కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్‌లో ఉన్న 10 నెలల జీతం ఒకేసారి మంజూరు చేయడం పట్ల ప్రతి ఒక్కరికి రవాణ, కుటుంబ పోషణ భారంను తొలగించిన ప్రభుత్వానికి ధరణి ఉద్యోగులందరం కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ధరణి కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.31,040లు వేతనం, ధరణి కంప్యూటర్ ఆపరేటర్లుగా మహిళలు కూడా విధులు నిర్వహిస్తున్నందున వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కూడా మంజూరు చేయాలని కోరారు. వేతనాలను ప్రభుత్వ ఖజానా ద్వారా గానీ, కలెక్టర్ ద్వారా గానీ పంపిణీ చేయాలని కోరారు.

## రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శిని పరామర్శించిన సిపిఐ నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ మే 16 ప్రభాతవార్త

రాష్ట్ర కౌలు రైతు సంఘ కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సందర్భంగా గురువారం సిపిఐ నాయకులు ఆయన ను పరామర్శించి ధైర్యం చెప్పారు. సూర్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నంద్యా రామిరెడ్డి తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ మే 16 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు ఇంటి చుట్టు ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయితీ కార్య దర్శి మంత్రిప్రగడ గిరిజా కుమారి అన్నారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో గురువారం పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా గ్రామంలోని పలు వీధుల్లో పేరు కుపోయిన డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి గిరిజాకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుభ్రత, పరిశుభ్రతను విధిగా పాటించాలన్నారు. స్వచ్ఛ వేపలసింగారంగా మార్చేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జూనియర్‌అసిస్టెంట్ ముస్తఫా, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త



## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాధునికి పల్లకీ సేవలు, హారతులు, పంచామృత అభిషేకములు, అన్నప్రసాద వితరణ, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిపి తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

మేళ్లచెరువు మే 16 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన మండల స్థాయి గ్రామపంచాయతీ తాత్కాలిక ఉద్యోగుల సంఘ సమావేశంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగువెంకటేశ్వర్లు, కార్యదర్శి జనిగె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో 25 సంవత్సరాల నుంచి కమాటీలుగా, క్లర్క్‌గా, బిల్ కలెక్టర్‌గా, పంపు మెకానిక్‌గా అనేక రకాల బాధ్యతలు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. 1998నుంచి పని చేస్తున్న జిపితాత్కాలిక ఉద్యోగులను నేటి వరకు పర్మినెంట్ చేయలేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాత్కాలిక ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగాచర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో సంఘ బాధ్యులు పసుపులేటి మల్లికార్జున్‌రావు, సంకూరి శ్రీనివాసరావు, చినపంగు కోటయ్య, కోడె సత్యం, చాట్ల మరియమ్మ, దారంగు వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల జిపి తాత్కాలిక ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ మారోజు వీరన్న 25వ వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త



నేరేడుచర్లలో గురువారం కామ్రేడ్ మారోజు వీరన్న 25వ వర్ధంతిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పార్టీడివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య, పిటడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్, పివోడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి పావని, కోశాధికారి శ్యామల, సత్తమ్మ, నాగమ్మ, సుమలత, ఫాతిమా, రజాక్, రంగయ్య, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

## -భువనగిరిలో ఘనంగా ర్యాలీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం సమాజంలో భాగస్వామ్యమై డెంగ్యూ నివారిద్దాం అనే ఉద్దేశంతో ముందుకు సాగాలన్నారు. అంతే కాకుండా పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని నిల్వ ఉన్న నీటి ట్యాంకులను, తొట్లను, పాత టైర్లు మొదలగు వాటిని తొలగించాలని ప్రతి శుక్రవారంను డ్రైడే-ఫ్రైడే గా పాటించాలని, కీటికీలకు, గుమ్మాలకు, తలుపులకు, జాలీలు ఏర్పాటు చేసుకోవాలని దోమతెరలను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో పంచాయతీ సిబ్బందితో సమన్వయం కలిగి ఉండి గ్రామ పెద్దలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని



సూచించారు. పందులు, బాతులను నివాస ప్రాంతాలకు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలి అన్నారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది అందరూ ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నిర్ధారణ చికిత్సలు జరిపించాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, డీవై డీఈఎండీ మధుసూదన్ సాయి రెడ్డి, సీహెచ్ఓ నగేష్, ఎల్‌టీ ప్రవీణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకోవాలి

## -జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్

భువనగిరి ప్రభాతవార్త:

మిల్లుల వద్ద ధాన్యం త్వరగా అన్ లోడ్ చేయించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బోన్ షాలోమ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురవుఆరం ఆయన కాన్ఫరెన్స్ హాలులో రైసు మిల్లుల ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లను సమీక్షిస్తూ.. మిల్లులకు ఇచ్చిన కెపాసిటీని పూర్తి చేయాలని, రైతుల నుండి కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని మిల్లులలో స్పేస్ పెంచుకొని ధాన్యం లారీలను త్వరగా లోడ్ చేయించాలని, ఆ వెంటనే ఆన్ లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ.524 కోట్ల విలువ గల 2,39,00 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల



అధికారి శ్రీనివాస రెడ్డి, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగా విత్తనాలు సిద్ధం

## -జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

భువనగిరి ప్రభాతవార్త:

సబ్సిడీపైన జీలుగ విత్తనాలు అందజేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము రైతులకు సబ్సిడీ పైన పచ్చి రొట్టెలు అందజేయుచున్నదని, తొలకరి వర్షాలు పడిన వెంటనే వరి వేసుకునే నెలలో రెండున్నర ఎకరాలకు 30 కిలోల చొప్పున ఎకరానికి 12 కిలోలు విత్తనాలు నేలలో వెదజల్లాలని, 25 నుండి 30 రోజులకు ఈ పంట పూతదశకు వస్తుందని, నాటు వేసుకునే ముందు ఈ పచ్చి రొట్ట పైరును భూమిలో కలియదునాలని, ఈ పచ్చి రొట్ట పైరు వేసుకోవడం వలన భూసారం బాగా పెరుగుతుందని, చవుడు నేలల్లో వేసినట్లయితే చౌడు తగ్గిపోతుందని, ఒక ఎకరానికి 10 టన్నుల పశువుల పెంట పోసినంత బలము భూమికి లభిస్తుందని తెలిపారు. జీలుగ-30 కిలోల సంచికి రూ.2790 ఉంటే దీనిలో సబ్సిడీ కింద రూ.1674 రైతు చెల్లించవలసి ఉంటుందని, జనుము 40 కిలోల సంచి మొత్తం ధర



రూ.3620 సబ్సిడీ 2172 పోతే రైతు చెల్లించవలసింది రూ.1448, పిలిపిసరా 20 కిలోల సంచి రూ.2710 ఉంటే సబ్సిడీ రూ.1626 పోతే రైతు చెల్లించవలసింది రూ.1084 అని జెడిఎ తెలిపారు. ఈ విత్తనాలు జిల్లాలోని అన్ని కోఆపరేటివ్ సొసైటీలలో లభిస్తాయని, రైతులందరూ పచ్చి రొట్ట విత్తనములను తమ వరి వేయి పొలంలో తప్పకుండా వేసుకోవాలని ఆమె కోరారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వీడాలి

## సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి మొలకెత్తుతుందని, దానికి కారణం ప్రభుత్వం ధాన్యం కొనుగోలును నిర్లక్ష్యం చేయడం వల్లనే జరిగిందని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. బుధవారం పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వారు మాట్లాడుతూ.. 30 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం చాలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వాతావరణం వర్షాలు రావడం వల్ల ఇప్పటికే ధాన్యం అంత తడిసి మొలకెత్తి ప్రయత్నం నష్టపోయిందని అయినా కూడా సంబంధిత అధికారులు ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు దేశంలో నత్త నడక వహిస్తూ రైతుల నష్టపోతుంటే కూడా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయలేకపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఉండి ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వరగన సభ్యులు కోట రామచంద్ర రెడ్డి, మంచాల మధు, మండల నాయకులు కలుకూరి బిక్షపతి, నాయకులు గూని మల్లేష్, బిక్షపతి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# గ్రామాల పరిశుభ్రత, వీధిలైట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు

మేళ్లచెరువు మే 16 ప్రభాతవార్త




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయి తీలలో సర్పంచ్‌లు, పాలకవర్గం లేనందున ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల పరిశుభ్రత పట్ల, వీధిలైట్ల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు స క్రమంగా ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ పంచాయితీల బాధ్యతలు, నిత్య కార్యక్రమాల నిర్వహణ పట్ల స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, జిపి సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేస్తూ గ్రామీణ ప్రజల సేవలకు అంకితం కావాలని కోరారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, మండల వ్యవసా యాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, ఎస్ఐ పరమేష్, ఎంఆర్ఐ గార్లపాటి వాసుదేవరావు, భాస్కర్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వ రరెడ్డి, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌లతో కలిసి గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలో స్కూల్స్, కాలేజీ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్‌తో, భువనగిరి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది.

# డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ

గుండాల ప్రభాతవార్త:



జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించి దోవ ఎల నివారించడం కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సం దర్బ ంగా వైద్యాధికారి డాక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో మురుగునీరు ఏర్పడకుండా ప్రజలు

# రైతు వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే తిప్పన

మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త





రైతులు పండించిన ధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని విస్మరించి రైతాంగాన్ని మోసం చేసిందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేకవిధానాలను నిరసిస్తూ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూఅసంబద్ధమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దొడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వననడం, రైతు రుణమాఫీ, తడిసిన ధాన్యం కొనుగోళ్లపై స్పష్టతలేదన్నారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, పాక్స్ మాజీ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,వైస్ఎంపిపి అమరావతి సైదులు, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్, పాలుట్ల బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, కరీం, 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మీనారాయణ, గంగుల బిక్షంయాదవ్,సాధినేని శ్రీనివాస్‌రావు, ఘంట శ్రావణ్‌రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షులు అంజయ్య, కోదాటి రమా,మాజీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 28 వార్డులో దాహార్తి తీర్చి దాతృత్వం చాటుకున్న బిక్షంయాదవ్

మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త



మండు వేసవిలో గుక్కెడు మంచినీళ్లు దొరకక అలమటిస్తున్న వార్డు ప్రజలకు తన సొంత ఖర్చులతో తాగునీరందించి దాతృత్వం చాటుకున్నబిక్షంయాదవ్ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ పట్టణంలోని 28వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి గంగుల బిక్షంయాదవ్‌సేవా దృక్పధంతో స్వచ్ఛందంగా 15 రోజులుగా వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తీర్చేందుకు ముందుకొచ్చి తన సొంత ఖర్చులతోట్యాంకర్ల ద్వారా తాను స్వయంగా ఇంటింటికి తాగు నీరు అందిస్తున్నారు. అధికారం లేదు..ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధి కాదు, అయినప్పటికీ తనవార్డు ప్రజల తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని చలించి, దయార్థ హృదయంతో అక్కడి ప్రజలకు తాగునీరందించి అందరి మన్ననలుపొందుతున్నాడు. ప్రజాప్రతినిధులుగా గెలిచిన వారు తమ బాధ్యతలను విస్మరించి ప్రజల గోడు పట్టించుకోకుండా తమ సొంత లాభాలకు పనిచేస్తున్నప్రస్తుత తరుణంలో వేసవి తీవ్రత దృష్ట్యా మహిళలు చిన్నారులు, వృద్ధులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని గ్రహించినతమ తమ భగీరథప్రయత్నాన్ని కొనసాగిస్తున్నాడు. మానవత్వం పరిమళించిన మహా మనిషిగా వార్డు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన బిక్షంయాదవ్ సేవలుఅభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు.

# ఘనంగా మారోజు వీరన్న 25వ వర్ధంతి వేడుకలు

తిరుమలగిరి, మే 16, ప్రభాతవార్త:



అస్థిత్వ పోరాట సిద్ధాంత కర్త మారోజు వీరన్న 25వ వర్ధంతిని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ మా రోజు వీరన్న తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని చెప్పారు.భారతదేశంలో కొనసాగుతున్న సామాజిక కుల వ్యవస్థపై తిరుగుబాటు చేసి కుల నిర్మూలన జరగకుండా వర్గ ఐక్యత సాధ్యం కాదని కామ్రేడ్ మారోజు వీరన్న చెప్పాడని వివరించారు. పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లకుండా విప్లవపోరాటాలు సాధ్యంకాదని వీరన్న చెప్పాడని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి ఊది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని తెలంగాణ సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని కోరుకునేవారన్నారు. కరీంనగర్ జిల్లాలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో 1999వ మే16న రాజకీయ హత్య చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో పూల అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకుఊరు సోమన్న మాదిగ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, కందుకూరి శ్రీను, మల్లయ్య యాదవ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ డే ర్యాలీ

తిరుమలగిరి, మే 16, ప్రభాతవార్త:

జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సమాజంతో మమేకమై -డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ దోమ మన ఇంటి పరిసరాల్లో చిన్న చిన్న పాత్రల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటిపూట కుడుతుందని తెలిపారు. వారానికి ఒకసారి ఇంటి పరిసరాల్లో లార్వా లేకుండా ప్రజలు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామదుర్గరెడ్డి, సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు సమత రాణి, శిరీష, లలిత, నర్సింహారెడ్డి, విజయ్‌కుమార్, రమాదేవి, ఖదీర్, వార్డు ఆఫీసర్లు, ఆరోగ్యసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

# జిల్లా సహాయ కార్యదర్శిగా కాశీ

మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త




ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశీని నియమిస్తూ జిల్లా ఇంచార్జి వరికుప్పల వెంకన్న ప్రకటించారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో జరిగిన పార్టీ ఉమ్మడి జిల్లా సమావేశంలో కాశీని నియమిస్తూ జిల్లా ఇంచార్జి ప్రకటన చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంసిపిఐ అభ్యర్థి వస్కుల మట్టయ్య గెలుపు కోరుతూ చేసిన సేవలను పార్టీ గుర్తించి జిల్లా కమిటికి తీసుకున్నట్లు పేర్కొన్నారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మట్టయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నాగారం, మే 16, ప్రభాతవార్త:



నాగాయం మండల పరిధిలోని వర్ధమనుకోట గ్రామ శివారులో ఎర్రగడ్డ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సంగు లచ్చయ్య అనే రైతుకు చెందిన ఎద్దు ఆదివారం మేత మేయడానికి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు తగిలి షాక్ తగలడంతో అక్కడికి అక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.95,000వేలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నేరేడుచర్లలో 2290 పట్టభద్రుల ఓట్లు

నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త

ఈనెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నేరేడుచర్ల మండలం, పట్టణంలో 2290 ఓట్లు నమోదైనట్లు నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు గురువారం తెలిపారు. 1491 మంది పురుషులు, 799 మంది మహిళ ఓట్లు నమోదైనట్లు, ఈ ఎన్నికకు నేరేడుచర్లలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రూపు-1 పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు






## ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలు

## ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలి

## గ్రూప్-1 పరీక్షలకు 9744 మంది

ప్రభాతవార్త, సూర్యాపేట: ఈనెల 27వ తేదిన జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులపై ఎన్నికకు అలాగే జూన్ 9న జరిగే గ్రూప్-1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, తహశీల్దారులు, ఆర్డీవోలు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సి హెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. శాసన మండలి ఎన్నికలకు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు 142 జంబో బ్యాలెట్ బాక్సులు శ్రీ సత్యసాయి జిల్లా నుండి తెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల గాను సూర్యాపేటలో 31పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 22 పోలింగ్ కేంద్రాలు, హుజూర్‌నగర్‌లో 18 పోలింగ్ కేంద్రాలు మొత్తం 71 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 51,947 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లచే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 9వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో 40 సెంటర్లలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 9,744 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని కలెక్టర్ తెలిపారు. వీరికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే గ్రూప్-1 పరీక్షలకు అన్ని కేంద్రాల్లో బందోబస్తుకు పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని,అన్ని కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసి, విద్యుత్‌శాఖ, రోడ్లు భవనాలశాఖ తమ పూర్తి సహకారం అందించాలన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎఫ్‌ఎస్టీలు పనిచేస్తాయని ఈ ఎన్నికలకు జిల్లా ఫోర్స్ ను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ వివి అప్పారావు, బ్యాలెట్ బాక్సెస్ నోడల్ ఆఫీసర్ డిపిఓ సురేష్ కుమార్, ట్రెనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్, వెహికల్, ట్రాన్స్‌ఫోర్ట్ నోడల్ అధికారి ఆర్టీఓ సురేష్‌రెడ్డి, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ డిఎఫ్ఓ వి.సతీష్‌కుమార్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ ఎస్ పద్మ, ఎంసిఎంసి నోడల్ ఆఫీసర్ డిపిఆర్ఓ ఏ రమేష్‌కుమార్, ఎలక్ట్రోరోల్స్ మోడల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్, అబ్జర్వేషన్ మోడల్ ఆఫీసర్ లక్ష్మణ నాయక్, పిడబ్ల్యూడి నోడల్ ఆఫీసర్ వెంకటరమణ, మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎన్నికల సూపరిటెంట్ శ్రీనివాసరాజు, వేణు, రమేష్, గ్రూప్‌వన్ పరీక్షల సూపరింటెంట్ పద్మారావు, కలెక్టరేట్ ఏవో మందాడి సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బీజేపీకి 12 సీట్లు వస్తాయి

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతో గత్యంతరం లేక కాంగ్రెస్‌కు ప్రజలు ఓటేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల అవినీతి అక్రమాలకు అడ్డులేదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని తీవ్రంగా వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ని ఓడగొట్టడానికి కాంగ్రెస్‌కు ఓటువేస్తే కాలిపోయిన మోటర్లు, ఎండిపోయిన పంట పొలాలు కాలువలు దర్శనమిస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు. దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు కూడా మోదీ వైపే చూస్తున్నారన్నారు. నల్గొండ -ఖమ్మం- కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ యువత ప్రదాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. విద్యార్థి దశ నుంచే సమస్యలపై పోరాడిన వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి అని 40 ఏండ్లుగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వ్యాఖ్యానించారు. ప్రేమేందర్‌రెడ్డికి ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని 34 నియోజకవర్గాల్లో ఇంచార్జిలను నియమించి పట్టభద్రులకు దగ్గరవుతామని వివరించారు. ప్రశ్నించే గొంతుక లేకుంటే అధికారపక్షానిదే ఏకపక్షమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, శ్రీదేవి రెడ్డి, పిల్లి రామరాజు యాదవ్, సాంబయ్య, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలకోసం నన్ను గెలిపించండి : తీన్మార్ మల్లన్న



చింతపల్లి,16మే.ప్రభాతవార్త: పేదల పక్షాన పోరాడుతున్న తనను భవిష్యత్ తరాలకోసం గెలిపించాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్‌కుమార్) కోరారు. గురువారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వెళుతూ మార్గ మధ్యలో చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని సందర్శించి మల్లన్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిధుల ఎంపిక తరువాత రైట్ టూ రీ కాల్ అవకాశం ప్రజలకు ఉండాలన్నారు.ఎన్నుకున్న నాయకుడు సంతృప్తికరంగా పని చేయనప్పుడు రీకాల్ చేసే అవకాశం ప్రజలకు ఉండాలని,అప్పుడే ప్రజా ప్రతినిధులు భయం,బాధ్యతతో పని చేస్తారని తెలిపారు. తాను రైట్ టూ రీ కాల్ అవకాశం ఇస్తానని ,తన పని తీరు నచ్చకపోతే ప్రజలు రీకాల్ చేయవచ్చని తెలిపారు. ఏ రాజకీయ నాయకుడు తన ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించని తీరుగా తాను ఇప్పటివరకు తనకున్న స్థిరాస్తులను ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. ప్రత్యర్థులను ,తనను బేరీజు వేసుకొని భవిష్యత్ తరాలకు ఎవరు అవసరమో వారిని ఎన్నుకోవాలని తీన్మార్ మల్లన్న అన్నారు. తన మీద నమ్మకంతో ఓటు వేసినవారికి ఆశాభంగం కలిగించనని మల్లన్న స్పష్టం చేశారు.భవిష్యత్ తరాలకోసం వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిది,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ రవి కుమార్, మాజీ ఎంపిటిసి కాసారపు శ్రీనివాస్,కంచుకట్ల సాయి ,గూడెల్లి కోటేష్, కొప్పుల నరేష్, రామకష్ణ, పాల్వాయి నిరంజన్ పాల్గొన్నారు.

# ఏసిబి వలలో చిక్కిన అవినీతి విద్యుత్ చేప

## ఓ రైతు నుండి రూ.50వేలు లంచం డిమాండ్ చేసిన ఆర్టిజన్ గ్రేడ్ -2 అధికారి

## ముందు రూ. 20వేలు, తరువాత రూ.30 వేలు ఇచ్చేవిధంగా ఖరారు

## ఏసిబిని ఆశ్రయించిన బాధిత రైతు

## రూ20వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసిబి అధికారులు





చింతపల్లి,16మే.ప్రభాతవార్త: చింతపల్లి మండలం మల్లారెడ్డి గ్రామానికి చెందిన రావి సూర్యనారాయణ అనే రైతు వద్దనుండి గ్రామంలో విద్యుత్ శాఖ ఆర్టిజన్ గ్రేడ్-2 అధికారిగా విధులు నిర్వహిస్తున్న నడింపల్లి వేణు గురువారం రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఏసిబి డిఎస్పీ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రావి సూర్యనారాయణ గత మూడు సంవత్సరాల నుండి అగ్రికల్చర్ ,డోమెస్టిక్ విద్యుత్ పోల్స్, బోరు కనెక్షన్ కొరకు ధరఖాస్తు చేసుకోగా, సదరు విద్యుత్ అధికారి వేణు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ , 50వేల రూపాయల లంచం ఇస్తేనే పని జరుగుతుందని తెగేసి చెప్పడంతో ముందుగా 20వేల రూపాయలు, పని తరువాత 30 వేల రూపాయలు ఇచ్చే విదంగా ఖరారు చేసుకొన్నాడు.దాంతో విసిగిపోయిన రైతు ఏసిబి అధికారులను ఆశ్రయించి విషయం తెలియజేశాడు. ఏసిబి అధికారుల సూచన మేరకు గురువారం 20వేల రూపాయలు రైతు ఆ విద్యుత్ అధికారి వేణుకు అందజేశారు.ఆ అధికారి డబ్బులు తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రైడ్ చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పీ జగదీష్ తెలిపారు. వారి వెంట ఏసిబి ఇన్‌స్పెక్టర్లు వెంకట్రావు, రామారావు, సిబ్బంది ఉన్నారు.

## నిజాయతీని చాటుకున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్, హోంగార్డ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తుడు బర్కత్పురా హైదరాబాద్‌కి చెందిన కె.అభిలాష్ అనే భక్తుడు గురువారం 10 గంటల సమయంలో గల కారులో తన విలువైన ఐడి కార్డ్స్ నాలుగు మొబైల్స్ మనీ పర్స్ వదిలి గ్లాసెస్ ఎక్కించకుండ దర్శనానికి వెళ్ళాడు. ఆ సమయంలో బస్టాండ్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ యుగంధర్ హోంగార్డ్ రవిలు విషయాన్ని గమనించి మైక్‌లో అనౌన్స్మెంట్ ద్వారా భక్తులని రప్పించి మొబైల్ వారి వస్తువులు వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అధికారులు అభినందించడం జరిగింది. ఈ విషయంలో భక్తులు కూడా వీరిని హర్షం వ్యక్తం చేశారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



డెంగ్యూ నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించడంతో దోమలను అరికట్టడంతో పాటు డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బందితో గురువారం పీహెచ్‌సీ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని పిలుపునిచ్చారు. దీంతో ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజలను కోరారు.. డెంగ్యూ వ్యాధి సోకితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శారద, ఎంపీహెచ్ఎస్ సరోజన, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో బత్తుల భూమయ్య సేవలు మరువలేనివి

– రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాస్‌రావు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణానికి చెందిన బత్తుల భూమయ్య మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తునే ఆయన సమాజానికి అందించిన సామాజిక సేవలు ఉమ్మడి జిల్లా స్థాయిలోనే కాదు, రాష్ట్రస్థాయిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కౌన్సిలర్స్ ఆఫ్ ఇండియా కన్‌ఫర్‌మేషన్ ఆఫ్ ఎస్.సి., ఎస్.టి., ఒబిసి మైనార్టీ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాసరావు అన్నారు. ఆయన వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ ఎండపల్లి, వెల్గటూర్, ధర్మారం, బుగ్గారం మండలాల విద్యాధికారిగా విదులు నిర్వర్తించి పార్లమెంట్ ఎన్నికల విధలలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారిగా విధులు నిర్వరిస్తూ ఎండదెబ్బ తగిలి మృతి చెందడం బాధకరమని అన్నారు. ఆయన మృతి సందర్బంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆయన అన్ని సంఘాలలో చురుకుగా పాల్గొని ఎందరికో మార్గదర్శిగా ఉన్నారని అన్నారు. బత్తుల భూమయ్య లేడని విషయాన్ని నమ్మలేక పోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు చొప్పదండి మండల శాఖ అద్యక్షులు కునమల్ల చంద్రయ్య, అంబేద్కర్ సంఘం అద్యక్షులు కడారి గంగరాజు, ధర్మారం మాల మహానాడు నాయకులు మంచికట్ల సత్యనారాయణ, బొడ్డు విజయ్‌కుమార్,కల్లెం నవీన్‌కుమార్, కల్లెపల్లి రత్నం, పాల్గొన్నారు.

## కాల్వపల్లిలో యాసంగి వరి పంట దిగుబడి అంచనా ప్రయోగం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 72లో యాసంగి వరి పంట దిగుబడి పంట కోత ప్రయోగం గురువారం నిర్వహించారు.. ఇట్టి పంట కోత ప్రయోగంలో 5 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల పొడవులో వరి పంట కోత నిర్వహించగా 8 కేజీల 20 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. యాసంగి వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఇట్టి పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి యాద్రాద్రి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, డిప్యూటీ తహసిల్దార్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి, మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి భవ్యత, రైతు ఇంజ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడు సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో మరణించిన బొల్లం రాములు కుటుంబానికి గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, ప్రశాంత్, కృష్ణ, కనకయ్య, కోటయ్య, ప్రవీణ్, మహేష్, అవినాష్, చింటూ, ఉమేష్, శివ, సత్తయ్య, వెంకటేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతన్నకు రూ.500 బోనస్ ధర చెల్లించాలని నిరసన

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పంటకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డిలు మాట్లాడుతూ రైతన్న పండించిన పంటకు 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. మండల పార్టీల అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, రాంమోహన్ రావు, ఎంపిపి చంద్రయ్య గౌడ్, కౌన్సెలర్లు మారం కుమార్, కమలాకర్ రెడ్డి, చీటి రాధాకిషన్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాజం, చీటి సంధ్యారాణి, నరాల దేవేందర్, శ్రీనివాస్, గజ్జల రమేష్, సయ్యద్ బాబా, లిక్కిడి మహేందర్, సందీప్, అఫ్రోజ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ఆద్వర్యంలో రైతు బోనస్ కోసం ధర్నా

సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త

వరి ధాన్యానికి క్వీంటాకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సిఎం కేసిఆర్ పిలుపు మేరకు గురువారం నారాయణపురంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహా, సిద్దగోని శ్రీను, బోడ రాజు, తెలంగాణ భిక్షం, వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నర్సింహా, జక్కిడి యాదిరెడ్డి, నలపరాజు స్వామి, రమేష్, శ్రీను, రాములు, వెంకటేశం, రమేష్, చంద్రశేఖర్, శ్రీను తదితరులున్నారు.

## ఘనంగా కంపసాటి శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుక

కేతేపల్లి, మే 16, ప్రభాతవార్త:



నకిరేకల్ అభివృద్ధి ప్రధాత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరుడు కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ్ కంపసాటి శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు చీకటిగూడెం దాచేపల్లి నర్మదా నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పిఏసిఎస్ చైర్మన్ బొల్ల వెంకట్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ ప్రసిడెంట్ ముద్దం విజయ్, పిఏసిఎస్ డైరక్టర్ చింతం వెంకన్న, కోట సైదులు, బుద్దె వెంకన్న, కోట పూర్ణచందర్‌రావు, బుద్దె గణేష్, అంకటి నరేష్, వార్డు మెంబర్ ముత్తినేని నర్సయ్య, ముత్తినేని పెదనర్సయ్య, కోటపూర్ణ, చింతమ్ రామలింగయ్య, బుద్దె మహేష్, బుర్రిమహేష్, కుమ్మరి కుంట్ల సతీష్, శివ, బొజ్జ సతీష్ తదితరులు ఉన్నారు.

## పట్టుదలతోనే అనుకున్న లక్ష్య సాధన

నడిగూడెం,మే16, ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన జీ.శ్రీలక్ష్మి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించడంతో గురువారం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి ఎం.ఎస్ విద్యాసంస్థల సీఈవో ఎస్.ఎస్.రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... పట్టుదలతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించ వచ్చునని అన్నారు. శ్రీలక్ష్మి ఎంతో కష్టపడి చదువుకుని 10జీపీఏ సాధించిందని అన్నారు. చదువులో మరింత రాణించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ కేంద్రం, బాధ్యులు శ్రేయ, ప్రభాకర్, బాబునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బెలిదె అశోక్ మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటు

సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెలిదె అశోక్ మృతి పార్టీకి తీరనిలోటని పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకయులు అశోక్ మృతదేహంపై గురువారం కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య, మాజీ సర్పంచు గడ్డం శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్, రవి, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

# రైతులు పండించిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
రైతులు పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్యలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంరదాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకుని అనంతరం ఎమ్మార్వోకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని విడనాడాలని మార్కెట్‌లో ధాన్యం పోసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ 30 శాతం కొనుగోలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా రాశులు పోసి కొనుగోలు చేయకుండా నిల్వ ఉన్నాయన్నారు. రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కి తీసుకువస్తే రెండు నెలల నుండి పట్టాలకు డబ్బులు చెల్లించలేక మరొక పక్క వానకాలం సీజన్ స్టార్ట్ అయింది. కాబట్టి వర్షానికి నానుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చచేశారు. అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలు ఆపి రైతుల పక్షాన నిలబడాలని అన్నారు. అదేవిదంగా ఈ సీజన్‌లో రైతు భరోసా కింద క్వింటాలుకు ఇస్తానన్న రూ.500 బోనస్‌ను ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడ్డమీది నరసింహ, తలారి మాతయ్య, తుటి వెంకటేశం, సిద్ధంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక తెలంగాణ కావాలని పోరాడిన వ్యక్తి కామ్రేడ్ మారోజు వీరన్న




**తుంగతుర్తి, మే 16 ప్రభాతవార్త:**
ప్రజాస్వామిక తెలంగాణ కావాలని పోరాడిన వ్యక్తి కామ్రేడ్ మారోజు వీరన్న అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కవిరాల కొత్తగూడెం స్టేజీ వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మారోజు వీరన్న 25 వర్ధంతి వేడుకల్లో పాల్గొని మారోజు వీరన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు, ఇండియా విప్లవోద్యమానికి నూతన పంథాను సూచించిన విప్లవ యోధుడు కామ్రేడ్ మారోజు వీరన్న అన్నారు. సామాజిక కుల వ్యవస్థపై తిరుగుబాటు చేసి కుల నిర్మూలన జరగకుండా వర్గ ఐక్యత సాధ్యం కాదన కామ్రేడ్ మారోజు వీరన్న చెప్పారని వివరించారు. రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని వీరన్న పోరాడరని,తెలంగాణ మలిదశ ఉద్యమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని తెలంగాణలో సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని వీరన్న పోరాడని పేర్కొన్నారు. మారోజు వీరన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక ్కరూ కృషి చేయాలని ఆయన ఆశయాలను నేటితరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంగోతు తండాలో జరిగిన దారుణ హత్యను చేదించిన పోలీసులు

**కొండమల్లేపల్లి, మే 16 ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అంగోతు తండాలో మే 8వ తేదీన అర్ధరాత్రి సమయంఅలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ముందు నిద్రపోతున్నటు వంటి అంగోతు జగ్రును పదునైన ఆయుధంతో తలపై బలంగా నరికి భయకరంగా చంపినారు. మృతుడి భార్య అంగోతు బుజ్జి ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ దర్యాప్తును ప్రారంభించారు. నేర పరిశోధనలో భాగంగా సీడీఆర్, సాక్షులు వాంగ్మూలం ఆధారంగా ఆంగోతు బాలు, ఆంగోతు తేజలు ఇట్టి నేరాన్ని చేశారని, వారి కోసం ఇట్టి కేసును పోలీసు వారు ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీఐ ధనుంజయ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి ఎస్ఐ, గుడిపల్లి ఎస్ఐలను రెండు టీంలుగా ఏర్పాటు చేయడమైనది. గురువారం ఉదయం అదే గ్రామానికి చెందినటు వంటి ఆంగోతు బాలును మల్లేపల్లి రామాలయం దగ్గర పట్టుబడి విచారించగా అతను, అతని బాబాయి కొడుకు అయినటు వంటి తేజలు కలిసి రెండు గొడ్డళ్లతో ఇద్దరు తలపై నరకడం వలన చనిపోయినాడు అని నేరం ఒప్పుకున్నారు. నేరానికి గల కారణాన్ని తెలుసుకోగా మృతుడు అతని తమ్ముడుతో కలిసి మార్చ్ నెలలో ముద్దాయిని కొట్టడం జరిగింది. అదేవిధంగా వారికి గెట్ల విషయంలో చిన్నచిన్న తగాదాలు జరుగుతున్నాయి. వాటిని మనస్సులో ఉంచుకుని ఎలాగైనా జగ్రును చంపాలని నిర్ణయించుకుని పథకం ప్రకారం మల్లేపల్లి సంతలో రెండు గొడ్డళ్లను కొనుగోలు చేసి 8వ తేదీన అర్ధరాత్రి మృతుడు తన ఇంటి ముందు నిద్ర పోవుచుండగా ఇంట్లో ఎవరు లేనిది గ్రహించి ఇది అదునుగా భావించి పథకం ప్రకారం వాళ్ల తెచ్చుకున్నటు వంటి గొడ్డళ్లను తీసుకుని వెళ్లి మృతుని తలభాగంపై కొడితే చనిపోతాడు అని తెలుసుకుని ఇద్దరు మృతుని విచక్షణ రహితంగా నరికి మృతుని వెక పొలాల గుండా వెళ్లుతూ గొడ్డళ్ల దొరికితే మనల్ని పోలీసులు పట్టుకుంటారని అట్టి గొడ్డళ్లను పక్క పొలంలోని బోరు బావిలో పడవేసి వెళ్లినారు. పోలీసు వారు ఇట్టి కేసులో చాకచాక్యంగా వ్యహరించిన ఇట్టి ముద్దాయిలను పట్టుబడి చేయడంతో పాటు వాళ్ల చంపడానికి ఉపయోగించుకున్నటు వంటి గొడ్డళ్లను బోరుబావి నుంచి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి స్వాధీనపర్చుకోవడం జరిగింది. అదేవిధంగా నేరస్తుని అంగోతు బాలుని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చడం జరిగింది. బాల నేరస్తుడు అయిన ఆంగోతు తేజ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. నేరస్తుల వద్ద నుండి పల్సర్ బైక్, సెల్‌ఫోన్, రెండు పదునైన గొడ్డళ్లను స్వాధీన పర్చుకున్నారు. ఇట్టి కేసును చేదించిన కొండమల్లేపల్లి సీఐ దనుంజయ, మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, క్రైమ్ పార్టీ ఎమోనాయక్, భాస్కర్, సత్యనారాయణ, గురువారెడ్డి, రవి, సైదులును దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అభినందించారు.


# ప్రజా గొంతుకగా నిలుస్తా తీర్మాన్ మల్లన్న

## కాంగ్రెస్ ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త**
విద్యార్థి నిరుద్యోగ యువజన ప్రజా సమస్యలపై పోరాడి ప్రజా గొంతుకగా నిలుస్తానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా సంక్షేమ ప్రభుత్వం పాలన సాగుతుందని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్న అన్నారు.ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ పట్టభద్రుల అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. పదేళ్లకాలంలో అధికారంలో ఉన్న నిరుద్యోగుల కోసం, ప్రజల కోసం పోరాటం చేసి తీర్మాన్ మల్లన్న జైలుకెళ్లాడని కెటిఅర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రజలు నమ్ముకున్న ప్రభుత్వాన్ని కూల్చీవేస్తామనిపటభద్రులను వదిలిపెట్టిన బిఅర్ఎస్‌ను ప్రశ్నించాలని కోరారు. కెసిఅర్ అనే అరాచక శక్తి వలన మన ఐక్యత కోసమే భగీవద్గీత ప్రమాణం చేయించినట్లు పేర్కొన్నారు.నీతివంతమైన పాలన అందించేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పల్లె నౌకరి పక్కా అనే పథకంతో కాంగ్రెస్ ముందుకొస్తుందన్నారు.జాబ్ క్యాలెండర్‌ను త్వరలో విడుదల చేస్తుందని, నిరుద్యోగులకు ప్రత్యేక ప్రణాళికతో 2లక్షల ఉద్యోగాలు భర్తీకి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలుకు కృషి చేస్తానన్నారు. మిర్యాలగూడను ఇండ్రస్టీస్ కారిడార్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. శాసనమండలిలో మిర్యాలగూడగడ్డ రుణం తీర్చుకుంటానన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకుతీర్మాన్ మల్లన్న కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, ఎంపిపి నందిని, ఎంపిటిసిలఫోరం ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, తమ్మబోయిన అర్జున్, గోదాల జానకీరాంరెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, అవుల దేవేందర్‌రెడ్డి, సిద్దునాయక్, గాలం వెంకన్నయాదవ్, అర్జున్, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మే 16 ప్రభాతవార్త:**
దేవరకొండ పట్టణంలో గురువారం రోజున నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేసినటు వంటి దేవరకొండ నియోజకవర్గం స్థాయి లో సమావేశంలో ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పట్టభ ద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కొండమల్లేపల్లి మండలంలో 1150 ఓట్లు ఉన్నాయి. ప్రతీ ఒక్క ఓటరును నేరుగా కలిసి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# అధికారులు అకస్మికంగా దాడులు

## ఇసుక డంప్‌లు సీజ్

**మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ ఉన్నాయనే సమాచారంతో మైనింగ్ ఎడి జాకబ్, మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ హరిబాబులు గురువారం దాడులు చేసిసుమారు 160 ట్రిప్పుల ఇసుక డంప్‌లను గుర్తించారు. ఈ మేరకు ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ ఇసుకరవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్, అర్ఐ సత్యనారాయణ, పంచాయతీకార్యదర్శి రాజశేఖర్‌లున్నారు.

# ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రియాంకఉపాధిహామీ పనుల తనిఖీ**

**కూలీలతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**



పెన్‌పహాడ్,16మే.ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలను సంబందిత అధికారులు కల్పించాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ (లోకల్‌బాడీ) కలెక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువులో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మస్టర్లను పరిశీలించి కూలీలతో ముచ్చటించి కూలీల వేతనాలు, పని వద్ద సౌకర్యాలు ,వారి సమస్యలను గురించి తెలుసుకుని మాట్లాడారు. వేసవి కాలం అయినందున ఉపాధి పనుల వద్ద కూలీలకు టెంట్, మెడికల్ కిట్,మంచినీటి సౌకర్యం కల్పించాలని సంబందిత అధికారులకు సూచించారు. ప్రతి రోజు మస్టర్లు సక్రమంగా నమోదు చేయాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి తెలిపారు.సకాలానికి పనికి హాజరయ్యేలా చూడాలని ,ఒకరికి బదులుగా మరొకరు ఉపాధి హామీ పనులకు హాజరు కావద్దని తెలిపారు.అనంతరం గ్రామంలోని శానిటేషన్ పనులను పరిశీలించారు.గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో మధుసూదన రాజు, ఎంపిడివో వెంకటేశ్వరరావు, యంపివో నరేష్, ఏపివో రవి, ఈసి మహేష్, టిఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎఫ్ఏ కవిత,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగు నీటి ఎద్దడి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి

## డిపివో సురేష్ కుమార్

పెన్‌పహాడ్,16మే.ప్రభాతవార్త:

గ్రామాల్లో నెలకొన్న తాగు నీటి ఎద్దడి సమస్య నివారణకు అధకారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ గ్రామాల్లో సానిటేషన్ పనులను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించి మాట్లాడారు.శానిటేషన్ పనులలో భాగంగా గ్రామాలలో ఉన్న ప్రతి మురికి కాలువ,రోడ్లు అన్ని శుభ్రపరచాలని మురికి కాలువల్లో తీసిన పూడికను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని,గ్రామ పంచాయతీల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, మురికి కాలువలు చివరి భాగంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.రానున్న వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో డి.నరేష్, పంచాయతీ కార్యదర్శులు అఖిల్,శివ, పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు పోలింగ్ కేంద్రాలు

త్రిపురారం,16మే.ప్రభాతవార్త:

ఖమ్మం,వరంగల్ ,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 27న జరుగనున్న ఎన్నికలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 527,528 నెంబర్లు గల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టభద్రులైన విద్యావంతులు ఈ ఎన్నికల్లో తమ ప్రతినిధిని ఎన్నుకునేందుకు 52 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.గుర్తింపు పొందిన జాతీయ,రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన వారితోపాటు పలువురు స్వతంత్రులను ఎన్నుకునేందుకు మండలంలోని ఈ పోలింగ్ కేంద్రాలలో 1347 పురుషులు, 622 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

## సంతాపం తెలిపిన మాజి మార్కెట్ చైర్మన్

పెన్‌పహాడ్,16మే.ప్రభాతవార్త:



మండలంలోని సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేర్ల గాలయ్య, గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్దీవ దేహానికి మాజి మార్కెట్ చైర్మన్ ,టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు పూలమాల వేసి నివాళులర్పించారు . కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలయ్య లేని లోటు కుటుంబానికి పార్టీకి తీరనిదని అన్నారు.పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ కంభంపాటి నాగరాజు ,ఒగ్గు వెంకన్న,పేర్ల శ్రీధర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయం

తిరుమలగిరి, మే 16, ప్రభాతవార్త:




తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు ఈ మద్యకాలంలో యాక్సిడెంట్ అయ్యి చికిత్స పొందుతున్న మిత్రుడికి 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరు కలిసి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్నా అనే నినాదంతో చిన్ననాటి స్నేహితుడు చెవిటి శాంతికుమార్‌కి గత పదిరోజుల క్రితం హైద్రాబాద్‌లో లారీ ఆక్సిడెంట్ జరిగింది. కావున గురువారం నాగోల్‌లోని పవన్‌సాయి హాస్పిటల్‌లో పరామర్శించి మా తోటి బాల్య మిత్రుల సహాయంతో 25వేల ఆర్థిక సహాయం వారి తల్లిగారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దయా యాదవ్, వల్లపు శోభన్‌బాబు, నాయిని నరేష్, కుంభం చరన్, బోయిని ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు షటిల్ కిట్ అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం ములకల పల్లి గ్రామానికి చెందిన బాలికలకు షటిల్ కిట్టును యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీర పుష్టికి, ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని, నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి శ్రీశైలం, రాజు యాదవ్, రాసాల నవీన్, గుండబోయిన మధు, చింటూ, వంశీ తదితరులు పాల్గొన్నారు.





సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

పెన్‌పహాడ్,16మే.ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో గ్రామానికి చెందిన బుర్రి లింగయన, అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి , వారి కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆడబిడ్డల పెండ్లి ఖర్చులకు, ఎవరైనా మృతి చెందినా వారి కుటుంబాలకు అండగా నేనున్నానంటూ వారికి తన వంతు ఆర్థిక సహాయాన్ని మాట ఇచ్చిన ప్రకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూకూరి గాంధీ,లోడంగి లింగయ్య, సైదులు, సైదులు, లింగయ్య, మామిడి చంద్రం, మేకల సైదులు,యడవెల్లి మనోజ్, రణపంగ చరణ్‌రాజ్,విద్యాసాగర్,రంజిత్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్

## రెండు మూగజీవాలు మృతి

## సుమారు 30వేల ఆస్థి నష్టం

పెన్‌పహాడ్,16మే.ప్రభాతవార్త:



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వెరసి రెండు మూగ జీవాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై మృతి చెందిన ఘటన మండలంలోని మేఘ్యా తండా గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.స్థానికులు ,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలోతు శ్రీను తనకున్న గొర్రెలను మేతకోసం విడిచిపెట్టగా, ఎటువంటి రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.గొర్రెల కాపరి శీను ఈ దృశ్యాన్ని చూసి లబోదిబోమన్నాడు.తనకు సుమారు 30వేల రూపాయల ఆస్తినష్టం జరిగిందని అన్నారు.ఇలాంటి రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్‌లు గ్రామాలలో అనేక చోట్ల ఉన్నాయని,వాటివల్ల ప్రమాదాలు జరుగకుండా చుట్టూ తగిన భద్రత చర్యలు చేపట్టాలని ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయిని,మూగ జీవాలకే కాకుండా మనుషులకు కూడా ప్రమాదం పొంచి ఉందని బాధితుడు ఆవేధన వ్యక్తం చేశారు.విద్యుత్ అధికారులు తనకు నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

# బిజెపిలో భారీ చేరికలు

నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంపట్ల ఆకర్షితులై బిజెపిలో భారీగా చేరికలు జరుగుతున్నాయని మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ అన్నారు.నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన గురువారం మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిల సమక్షంలో మండలంలోని ఔరవాణి గ్రామ సర్పంచ్ రూపాని సత్యనారాయణతో పాటు 50 మంది యువకులు బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మోదీ నాయకత్వంలో ఎంతో ముందుచూపుతో చేస్తున్న కార్యక్రమాలు దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెడుతాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా విద్యావంతులు తమ తోటివారికి మోదీ దార్శనికత బోధపడేలా అవగాన అందించాలని ఆయన కోరారు.



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు పనస ఉపేందర్, బెక్కంటి గణేష్, పంజాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి

నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త



బూర నర్సయ్య గౌడ్ నాయకత్వంలో బిజెపి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతోనే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందు తుందని ఆ పార్టీ నాయకులు బెక్కంటి గణేష్ అన్నారు.గురువారం మండలం లోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కెనపల్లి యాదయ్య బిజెపిలో చేరారు.ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన గణేష్ మాట్లాడుతూ జూన్ 4న బూర నర్సయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.కార్యక్రమంలో అక్కెనపల్లి సత్తయ్య, మిడిదొడ్డి లింగస్వామి, కావటి సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నమిలా హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపిన స్నేహితులు**

**-విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలు గుర్తుచేసుకొన్న 1993-94 బ్యాచ్**

**-30 సంవత్సరాల తర్వాత కలిసిన చిన్ననాటి స్నేహితులు**

**రాజాపేట ప్రభాతవార్త:**రాజాపేట మండలం నమిల హై స్కూల్ 1993-94 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జరుపుకున్నారు. యాదగిరిగుట్ట రెడ్డి సత్ర భవనంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత మరోసారి కలిసి కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఉద్దేశంతో కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువానలు మరొక్కసారి గుర్తు చేసుకొని కృతజ్ఞతలు చెప్పారు. ఉపాధ్యాయుడు ఉప్పల రమేష్ ద్వారా జ్ఞాపకలను అందుకున్నారు. శాలువాతో సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. హాజరైన ప్రతి విద్యార్థి మాట్లాడుతూ.. విద్యార్థి దశ ప్రస్తుత జీవిత విధానం గూర్చి తెలియజేశారు. విద్యార్థి దశ మరచిపోలేనిదని, కన్న ఊరు, తల్లిదండ్రులు, పాఠశాల, గురువులు ఎల్లప్పుడూ గుర్తుంటారని వారన్నారు. అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేసారు.



# నిరుద్యోగ సమస్యకు సరైన పరిష్కారం చూపాలి

నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న ముఖ్యమైనటువంటి నిరుద్యోగ సమస్యకు వెంటనే తగు పరిష్కారాలను చూపి వారికి మానసిక ధైర్యాన్ని కలిగించాలని నకిరేకల్ నియోజకవర్గం నార్కట్‌పల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కొఆర్డినేటర్ పులిజాల రవికుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.గురువారం హైదరాబాదులోని హోటల్ దస్పల్లాలో తమ అభిమాన నాయకుడు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నిరుద్యోగుల సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**...వరికుప్పల వెంకట్ రాములు**



**చింతపల్లి,16మే.ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ల నాగార్జున అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులను గురువారం ప్రముఖ వ్యాపారవేత్త,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరికుప్పల వెంకట్ రాములు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని కటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వారి వెంట శేఖర్, కొండలు, ఐరగోటి శివ, కుర్మేటి ప్రశాంత్, వరికుప్పల రాజశేఖర్, మర్ల జంగయ్య, వరికుప్పల రమేష్, ఈద కిష్టఫర్, ఎస్కె జానీ, వరికుప్పల ఆంజనేయులు,నారిమళ్ల సుందరయ్య, వరికుప్పల శివ, నారిమళ్ల కిష్టమ్మ,తదితరులు ఉన్నారు.

# స్వయం ఉపాధితో వినియోగదారుల మన్నలను పొందాలి

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:

పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస సూపర్ మార్కెట్‌ను గురువారం మార్కెట్ కమిటి చైర్మన్ జూకూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అవసరమైన సరుకులను నాణ్యతతో వినియోగదారులకు అందించాలన్నారు. యువత స్వయం ఉపాధి పొంది తాము చేసిన వ్యాపారం ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతకుంట రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, లోడింగ్ వెంకన్న, సూపర్ మార్కెట్ నిర్వాహకులు శరత్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, వల్లపు రెడ్డి దామోదర్‌రెడ్డి, వంగాల యాదగిరి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఇబ్రహీం, ఐదవ వార్డు కౌన్సిలర్ పుణ్య గణేష్ శంకర్ పాల్గొన్నారు.



# తాటిచెట్టుపై నుండి పడి గాయపడిన గీత కార్మికుడు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో గురువారం సాయంత్రం వచ్చిన ఇద్దరు గాలుల ప్రభావంతో తాటిచెట్టుపై నుండి కింద పడ్డ గంధంమల్ల నరేష్ గౌడ్ గుండ్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గాలి దుమారానికి నరేష్ గౌడ్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

# బిసి కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

బీబీనగర్, మే 16 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లోపు బిసిలకు దామాషా పద్ధతి ప్రకారం మేమెంతో మాకంత అన్నట్లుగా న్యాయబద్ధమైన పూర్తి రిజర్వేషన్లు కల్పించాలంటే వెంటనే బిసి కుల గణన చేపట్టాలని యువజన సంఘాల నాయకులు గాండ్ల రవి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాతడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ముందే బిసిల్లో ఉన్న అన్ని 113 సబ్బండ కులాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన జరగాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగానే స్థానిక సంస్థల్లో బిసి వర్గీకరణ చేసి స్థానిక ఎన్నిలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నర్సింగ్ గిరి కుటుంబానికి అర్ధిక సహాయం అందజేత

హాలియా, ప్రభాతవార్త, మే 16:

అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన నర్సింగ్ గిరి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కింద పడి చనిపోవడంతో కుటుంబ సభ్యులకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి 5వేలు, మన్నెం రంజిత్‌యాదవ్ యువసేన అధ్వర్యంలో 5వేల రూపాయల అర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. నిరుపేద అయిన గిరి కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. జుప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి మరణించడంతో చేతికొచ్చిన తమ్ముడు అకస్మాత్తుగా మృతి చెందడంతో అర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యడవల్లి దిలీప్‌రెడిన, బుర్రి రాంరెడ్డి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, పాలోజు రమేష్‌చారి, గజ్జల నాగార్జునరెడ్డి, సజ్జన్, రామకృష్ణారెడ్డి, కాట్నం సతీష్‌గౌడ్, కాట్నం భాస్కర్, నాగరాజు, లింగయ్య, సైదులు, కొండల్, శివ, వినోద్, బ్రహ్మాచారి, శేఖర్, మామిడి జానయ్య, కాట్నం శేఖర్, క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



